## కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు



మోచిగల్లిలో బీఆర్ఎస్ కరపత్రం అందజేస్తున్న వార్డు ఇన్‌చార్జి యూనిస్ అక్బానీ

ఎదులాపురం,నవంబర్ 8 : కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దని వార్డు ఇన్‌చార్జి, సీనియర్ నాయకుడు యూనిస్ అక్బానీ ప్రజలకు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 47వ వార్డులోని రాణిసతిజీ, మోచ్చిగల్లి కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలపై ఆ పార్టీ నాయకులకే నమ్మకం లేదన్నారు. ఎన్నికలో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా జోగు రామన్నను గెలిపించాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## 39వ వార్డులో ఇంటింటి ప్రచారం



పిట్టలవాడలో ప్రచారం చేస్తున్న డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి

జిల్లా కేంద్రంలోని 39వ వార్డు పిట్టలవాడలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు దాసరి రమేశ్, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు సలీంపాషా, వార్డు కౌన్సిలర్ సంగీత దమ్మపాల్, వార్డు అధ్యక్షుడు సంజీవ్‌గౌడ్, ఉదయ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కుమ్ర శ్రీనివాస్, నాయకులు మిట్టపూరి యోగేశ్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే వార్డు ఇన్‌చార్జి శౌకత్ అలీ ఆధ్వర్యంలో పట్టణంలోని శాంతినగర్ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అలాల్ అజయ్, నాయకుడు అతిక్ ఉర్ రైమన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అసమర్థపాలనకు కర్ణాటక నిదర్శనం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న
- పార్టీలో పెద్ద సంఖ్యలో చేరిన మహిళలు, యువకులు

ఎదులాపురం, నవంబర్ 8 : అసమర్థ పాలనకు కర్ణాటక రాష్ట్రమే నిదర్శనమని ఆదిలాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆటో యూనియన్ నాయకుడు జబాడే దళిత్ ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో మహిళలు, యువకులు, అలాగే అంబేద్కర్ నగర్‌కు చెందిన మహిళలు, యువకులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న మాట్లాడుతూ 65 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు కనీస వసతులు కల్పించడంలో విఫలమైందన్నారు. ఆ పార్టీ నేతలు అబద్దపు మాటలు మాట్లాడుతూ ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టించేలా సభలు నిర్వహిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న బూటకపు హామీలు అన్నారు. వాటి అమలులో విఫలమవడం ఆపార్టీకి అలవాటేనా



జైనథ్: నిరాలలో ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్నను భారీ గజమాలతో సన్మానిస్తున్న గ్రామస్తులు



ఎదులాపురం : ఆదిలాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన మహిళలు, యువకులు

న్నారు. అందుకు కర్ణాటకలో ప్రస్తుత పరిస్థితులే నిదర్శనమన్నారు. అక్కడి రైతులు తెలంగాణకు వచ్చి నిరసన తెలుపుతున్నారని గుర్తుచేశారు. ఓటుకు నోటు దొంగ రేవంత్‌రెడ్డి టికెట్లు అమ్ముకొని కోట్లకు పడగలెత్తారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీశ్, నాయకులు లింగారెడ్డి, బుట్టి శివకుమార్, ధమ్మపాల్, యాసం నర్సింగ్ రావు, కొండ గణేశ్, పర్వీన్, సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

### ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్‌కే ఉంది

జైనథ్, నవంబర్ 8 : గ్రామాలను పచ్చదనం, పరిశుభ్రతతో సర్వతోముఖాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రజలకు ఓటు అడిగే హక్కు తమకే ఉందని ఆదిలాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న అన్నారు. బుధవారం మండలంలోని నిరాల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ సునంద-ప్రభాకర్ భారీ గజమాలతో స్వాగతం పలికి డప్పు డోలు వాయిద్యంతో పటాకులు కాలుస్తూ పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులతో వీర తిలకం దిద్దారు. ఈ సందర్భంగా రోడ్ షోలో జోగు రామన్న మాట్లాడుతూ నిరాల గ్రామంలోనే రూ.3 కోట్లు 53 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మిగిలిన పనులను సైతం పూర్తి చేస్తామన్నారు. హిందూ, ముస్లింలను గొడవలు పెట్టి ఓటు బ్యాంకు రాజకీయం బీజేపీ చేస్తోందన్నారు. నల్లధనాన్ని మహిళల అకౌంట్లలో రూ.15లక్షలు వేస్తామని, మహిళలు, నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, నల్ల చట్టాలు తెచ్చి రైతులను మోసం చేసిన బీజేపీకి గుణపాఠం చెప్పాలన్నారు. అలాగే పట్టపగలు ఓటుకు నోటు కేసులో పట్టుబడ్డ రేవంత్ రెడ్డి, రైతులకు మూడు గంటల కరెంట్ సరిపోతుందన్న కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలన్నారు. రైతుబంధు రూ.16 వేలు, రూ.400 గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మి ద్వారా మహిళలకు రూ.3 వేలు, తెల్లరేషన్ కార్డు కలిగిన వారందరికీ రూ.5లక్షల బీమా పథకం, ఆరోగ్యపథకం కింద రూ.15లక్షలు మ్యానిఫెస్టోలో పొందుపర్చిన పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రం ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. తద్వారా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను ఎత్తి వేస్తున్నారన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### పర్ధాన్ సమాజ్ యువకులు బీఆర్ఎస్‌లో చేరిక

ఎన్నికల ప్రచారంలో భాగంగా నిరాలలో పర్ధాన్ సమాజ్ యువకులు ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామగ్రామాన చేపట్టిన సంక్షేమ అభివృద్ధికి ఆకర్షితులై భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్సెట్టి గోవర్ధన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఎస్ లింగారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ పురుషోత్తం యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాసం నర్సింగ్‌రావ్, చంద్రయ్య, సర్పంచ్ నంద ప్రభాకర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



నార్నూర్‌లో నినాదాలు చేస్తున్న మహిళలు

నార్నూర్, నవంబర్ 8 : కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో బుధవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరుకావడంతో నార్నూర్, గాదిగూడ మండలాల నుంచి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు జై తెలంగాణ, జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తూ పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. వెళ్లిన వారిలో పార్టీ ముఖ్య నాయకులు, మహిళలు, యువకులు ఉన్నారు.



నార్నూర్‌లో జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తున్న నాయకులు

## ఎన్నికలు సమర్థవంతంగా చేపట్టేందుకు చర్యలు

ఎదులాపురం, నవంబర్ 8 : శాసనసభ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ మొబైల్ నెట్‌వర్క్ ప్రతినిధులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల పోలింగ్ నిర్వహణకు మొబైల్ సిగ్నల్, ఇంటర్నెట్ సరఫరాపై ఆయా నెట్‌వర్క్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణకు మొబైల్‌సిగ్నల్ ,ఇంటర్నెట్ వ్యవస్థ ఒక భాగమని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల పరిధిలోని మారుమూల గ్రామాల ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలకు ఇంటర్నెట్ సరఫరా అయ్యేలా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వెబ్‌కాస్టింగ్ ,సీసీ కెమెరాల నిర్వహణ నేపథ్యంలో ఎలాంటి అంతరాయం కలుగకుండా సిగ్నల్ వ్యవస్థ పటిష్ట పరచాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఖుష్బుగుప్తా, శ్యామలాదేవి, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మోహతో, బీఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్‌టెల్, ఇతర నెట్‌వర్క్, ఇంటర్నెట్ సర్వీస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## టీబీ నిర్ధారణలో ప్రైవేట్ దవాఖానలు కీలకం

ఎదులాపురం, నవంబర్ 8 : రోజురోజుకూ పెరుగుతున్న టీబీ నిర్ధారణలో ప్రైవేట్ దవాఖానల పాత్ర కీలకమని జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ ఎం శ్రీకాంత్ అన్నారు. బుధవారం జిల్లా కార్యాలయంలో రాష్ట్ర కార్యాలయం నుంచి వచ్చిన అధికారి డాక్టర్ కిరణ్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ దవాఖానల్లో టీబీ లక్షణాలతో వచ్చే రోగుల సమాచారం తప్పకుండా జిల్లా టీబీ కార్యాలయానికి అందించాలన్నారు. ప్రభుత్వం టీబీ మందులను ఉచితంగా రోగులకు అందిస్తున్నామన్నారు. అనంతరం జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ ఎం శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు ఉన్న వారిని గురిస్తున్నామన్నారు. టీబీ నిర్ధారణ అయినవారికి వెంటనే చికిత్స కింద మందులు అందిస్తు సూచనలు చేస్తున్నామన్నారు. సమావేశంలో డాక్టర్ రాజేశ్వర్, ఎస్‌టీఎస్, ఎస్‌టీఎల్ఎస్‌లు నవీద్ మోసిన్, నాగభూషణం, సిబ్బంది పాల్గొన్నారు.

## కేవీకేలో కిసాన్ మేళా

ఎదులాపురం, నవంబర్ 8 : కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం కిసాన్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర నాగ్‌పూర్ నుంచి కేంద్రియ పత్తి పరిశోధనా సంస్థ డైరెక్టర్ వైజీ ప్రసాద్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ విస్తరణ డైరెక్టర్ డాక్టర్ సుధారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి సాగు చేయడం వల్ల గులాబీరంగు తగ్గడమే కాకుండా, పంట మార్పిడి, యాంత్రీకరణలో భాగంగా అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. అనంతరం విస్తరణ డైరెక్టర్ డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా రైతులకు రాబోయే కాలంలో ఎక్కువ మంది రైతులు అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేయాలన్నారు. కార్యక్రమంలో నాగ్‌పూర్ డైరెక్టర్ ఆఫ్ కాటన్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ వీఎల్ వాగ్‌మారే, పంట ఉత్పత్తి విభాగం అధిపతి డాక్టర్ తయాడే, ఉత్తర తెలంగాణ మండల సహ పరిశోధన డైరెక్టర్ డాక్టర్ జీ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయాధికారి .పుల్లయ్య, అగ్రికల్చర్ కాలేజీ అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీధర్‌చౌహాన్, వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ మురళి, డైరెక్టర్ మధుసూదన్‌రావు, కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ వై.ప్రవీణ్‌కుమార్, వివిధ కంపెనీల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



పత్తిని పరిశీలిస్తున్న డైరెక్టర్లు, శాస్త్రవేత్తలు, రైతులు